విమర్శకులందరు ఆ నవలను ఎత్తి పేశారు. అందులో హాస్యరసం దుష్టకులు తలఎత్తాయి. అట్టి కాపీరైట్లు లేని కారణంగా నకిలీ రచయితలు "డికెన్స్" "టిటిల్ కెరోలి" నకిలీ ముద్రణ కొనసాగించారు. వారిపై దావా వేసినా డికెన్స్‌కు లాభంలేకపోయింది. పరిణామగా ఆ ప్రసిద్ధనవలను ఫ్రెంచి వారు డ్రామాగా మార్చి ప్రదర్శించారు. డికెన్స్‌కు తనరచన ద్వారా ముట్టిన సొమ్ము కేవలం 20 డాలర్లు మాత్రమే.

ఈ నవల వ్రాతప్రతిని కొంతకాలం క్రితం జె. పి. మోర్గాన్ కొన్ని ధరకు కొన్నాడు.

వ్రాసిన రచయితకు అల్పకరంగా ఏమాత్రం ఉపకరించని అప్రఖ్యాత నవలను జె. పి. మోర్గాన్ తన వస్తు ప్రదర్శనశాలలో ప్రదర్శకులకోసం పుంచాడు.

(శేష కాలం తరువాయి)

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో

సావధానతీర్మానాలు, విశేషాలు

కొన్ని ముఖ్యమైన సమస్యలు చర్చించ దానికి రాష్ట్ర అసెంబ్లీకి తగిన సమయం లేకపోవచ్చు అటి కొన్ని గ్రామాలు, ప్రజల విషయాలను అరమరికలు లేకుండా కూలంకషంగా చర్చించడానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ కేంద్రంగా ఉపయోగపడుతున్నది. ఆదివారంగా వగుచవర తన గ్రామాన్ని పేరూపు చుక్క ఉన్నది

కౌన్సిల్ నియమావళిలోని 67వ నియమం ప్రకారం ఏ సభ్యుడూ ఒక ఆ వ్యవహారాలు గ్రామ వ్యాంగల విషయాలు ప్రస్తావనగా రేపట్టయితే ఆ చర్చకు ప్రక్కకి తీసుకుపోదలచిన విషయాన్ని వరంగా, విస్తారంగా వ్రాసిన నోటీసులు కార్యదర్శికి ఆ డజనయినా నోటీసులతోపాటు ఆ విషయం చర్చించదగిన అవసరాన్ని వివరిస్తూ ఒక నోటీసు ఇవ్వవలసి

అంతేకాక ఆ నోటీసును వదులుతూ ఇదివరకు మరి ఇదివరకు సభ్యులు ఆ చర్చలు పుదాలి ఆ విషయం ముఖ్యమైనదని అత్యవసరమైనదని అధ్యక్షులు భావించినట్లయితే నోటీసు ఆ గీకరి కలిగి తుంది త్వరలోనే ఆ ఆ కొన్ని గురించి సభలో ప్రవేశ 1 కుదనికి వీలుకల్పి సమయం తుంది అయితే ఈ రకమైన సన్నాహాలు రెండు గుంటకు మించరాదు ఈ సందర్భంలో లాంఛనపూర్వమైన (తిగాదన (పార్లమెంటరీ మోషన్) గా చర్చపైన ఓటి గుకాని వుంటాయి నోటీసు యిచ్చిన సభ్యుడు ఆ విషయ (వాగా వివరించవచ్చు దానికిమ ప్రక్షేపణగా సమాధాన చెప్పవచ్చు ముగుగా అధ్యక్షుల అనుమతి పొందిన ఇతర ఖులు కూడా ఆ చర్చలో పాల్గొనవచ్చు

అత్యవసర గ్రామాల్లోని విషయాలపైన సంగ్రహ చర్చకు సంబంధించిన నియమాలు ఆధారంగా తీసుకుని సభ్యులు రాష్ట్రంలో వరద ఎదిసితి. పర్జాభవం, ధరల పెరుగుదల నిరుద్యోగంవంటి ప్రజా ప్రాముఖ్యంగల సమస్యలను తరచుగా కౌన్సిల్ సమక్షానికి తీసుకువచ్చి చర్చించడం జరిగింది కౌన్సిల్ ప్రతి సమావేశ కాలంలోను అనాటి అత్యవసర సమస్యలు ఒకటి లేక రెండైనా సంగ్రహ చర్చలు జరిగినవి

ఈ రకపు సంగ్రహ చర్చలు చాలా తక్కువ తీర్మానాలు ఈ రెండు రకాలు

ప్రచురణకర్త రచయితను ఎన్ని కొనేవాడు. కీర్తికాంక్షితో, రచయిత ప్రచురణకర్త మధ్య ఘర్షణ ఏర్పడి పలువురి పుండ్లేవారు. ప్రచురణకర్త కడుపుకాటాటిపిక్షణాలు తనపై ఎవరిస్తే ఉత్సాహంగా ఆ పుస్తకాన్ని అంకితమిచ్చేవాడు.

అలెగ్జాండర్ పోప్ సాహిత్యం ధరను పెంచి సాహితీ లోకానికి మేలు చేశాడు. అయితే ఈ మేలు తన వరకు రాలేదనే అన్నాడు శామ్యుల్ జాన్సన్ నిఘంటువుతో పరిశీలించాడు.

జాన్సన్ నిఘంటువు "ఒక్క రచయిత రూపొందించిన శబ్ద గ్రంథం"గా ప్రసిద్ధిలోకి వచ్చింది 1755లో స్వయంగా జాన్సన్ కష్టపడ్డాడు. ఇతరుల సహకారంతో జాన్సన్ దీనిని పూర్తిచేశాడు.

దాన్ని మూడేళ్ళలో పూర్తిచేయగలనని కొన్నాడు జాన్సన్. కాని నిఘంటువు పూర్తి కావడానికి కొన్నిరోజు పదమూడు సంవత్సరాలు పట్టింది. మూడు సంవత్సరాలలో తన గ్రంథ పూర్తి

ఆధునిక కళగా ఫొటోగ్రఫీ

"కెమెరాముందు ప్రకృతి చిత్రాలను సృష్టించాలంటే ఓర్పు, శ్రద్ధ, కఠోర దీక్ష అవసరం" అంటే ఎస్ లాల్ అంటారు క్విలన్ (కేరళ)కి చెందిన శ్రీ లాల్ అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఫొటోగ్రాఫర్.

ప్రకృతిలోని వైచిత్రిని అసాధారణంగా పొటోలు రియడంలో తనకు ఎదురైన కొన్ని సంగతులు గురించి ఇటీవల ఆయన చెప్పారు. ఒక గిబ్బిలాన్ని తన హృదయంలో కన్నబిడ్డను దాచుకోవడాన్ని యథాతథంగా. ఫొటో తియడానికి తనకు ఎదేళ్ళు పట్టిందని ఆయన చెప్పారు గిబ్బిలాలను ఫొటోలు తీయడానికి ఆయన ఎన్నో రాత్రులు నిద్రకాయ వలసివచ్చింది శరవేగంతో అటూయిటూ దూసుకుపోతుండే గిబ్బిలాన్ని ఫోటో తీయడం ఎలా?

ఇందుకు శ్రీ లాల్ గిబ్బిలాలపై పరిశోధన కలిపాడు. ఈ వ్యవహారం కొన్ని సంవత్సరాలు కొనసాగింది. వాటికి ఆయన మంచి తిండి పెట్టేవాడు. ఆ విధంగా వాటితో సాన్నిహిత్యం ఏర్పరచుకొన్నాడు "అలా కొన్నాళ్ళు గడిచింది నేడో అహింసా వాదినిన్నన్నమకం వాటికిస్తున్నవుంటుంది" అని శ్రీలాల్ అన్నారు. తానిచ్చేతీయటాలరటి ఎవరు అనుకుంటడానికి గిబ్బిలాలు తనగదికి ఎలా వచ్చి పోతుంటేదీ ఆయన వర్ణించారు. అగదిలో కాంక్రీటు నుంచలకూడా అవి అలా మరచిపోతుండేవి ఇలాంటిసమయంకోసమే శ్రీలాల్ ఇన్ఫ్రారెడ్ తమ్పులు వేశారు. మెల్లగా తన కెమెరాను క్లిక్ చేయడం ప్రారంభించారు. ఎన్నో రీళ్ళు వ్యర్థమయ్యాయి. అయినా, తనకు తృప్తికలిగిన చిత్రం రాలేదు "మిత్రులచేనే హేళనలు కూడా నన్ను లెక్కచేయలేదు. నన్ను వారు అర్థం చేసుకొన్న నా భార్య ప్రోత్సాహం నా కెంతో బలాన్నిచ్చింది" అని శ్రీ లాల్ అన్నారు.

అలాగే విజయం తనదే ఒక అసాధారణ చిత్రాన్ని ఆయన తీయగలిగారు కొమ్ముకు కరచుకొన్న పిడిలో ఎగిరే గిబ్బిలమది. ఈ చిత్రం ఇతర పత్రికలకు ఎంపికచేసిన మరికొన్ని సహచిత్రాలు ఆయనకు అంతర్జాతీయ ఎరిగిన. కీర్తి తెచ్చి పెట్టాయి.

గిబ్బిలం చిత్రాన్ని ప్రసిద్ధ ప్రఖ్యాత గాంచిన అమెరికా నేషనల్ జియోగ్రఫికి మాగజైన్ ప్రచురించింది ట్రూఫోటో ఎక్సియా అనే మరొక ఎగ్జిక్ పైన్ ఇన్ కార్పొరేటెడ్ (ప్రచురణ) శ్రీ లాల్ తీసిన మరి మూడు ఫొటోలను ప్రచురించింది అని సీతాపరిస్థితి అయిన తింటున్న గిబ్బిలం, అరటిపండును మోసుకుపోతున్న గబ్బిలం, ఒక రకమైన ముక్కుతకాతి జంతువు

ప్రకృతి ప్రియుడైన టి. ఎస్ లాల్ కాలేజీలో చదివే రోజులలోనే ఫొటోగ్రఫీకి ఆకర్షితులైనారు ఆయన ఉత్తర ఇండియా కేరళవచ్చి క్విలన్‌లో స్థిరపడిపోయారు. శ్రీ లాల్ మొదట 18 యేళ్ళలో పిట్టి ఒక కొడాక్ బాక్సింగ్ కెమెరా కొన్నారు. అది 1940 నాటి సంగతి ఆ రోజులలో ఫొటోగ్రఫీ నేర్చినవారు లేరు ఇందుకోసం ఫొటోగ్రాఫిక్ స్టాటిలు చేశారు. ఒంటరిగా సంచరించి తన ఇష్టంవచ్చిన అనేక ఫొటోలు తీసేవారు

ఒక విదేశీ ఫొటోగ్రఫీ పత్రికను చదవడం మొదలుపెట్టిన తరువాత ఫొటోగ్రఫీ గురించి తెలుసుకున్నారు శ్రీ లాల్ హిందుస్థానీలు దీనిలో ఫొటోగ్రఫీ కొనసాగించారు 1948 లో ఫొటోగ్రాఫిక్ సొసైటీ అఫ్ అమెరికా (పి.ఎస్.ఎ)లో సభ్యులైనారు ఈ అమెరికా సంస్థతో ఈ సొసైటీ సహృదయసహకారాలతో అనేక అవగాహనలు అయినాయి (ప్రతి సంవత్సరం అధ్యక్షులు మారుతున్నారు పి ఎస్ ఎ సిరోపాలు ఎంతో ఉదారంగా ఉంటాయి" అని శ్రీ లాల్ అంటారు.

కొన్నిసార్లు లాల్ చేసిన ఫొటో ఒక్క ఫొటోగ్రాఫర్ పారితోషికం ఆకర్షితులైనారు ఆయన ఆంగ్లేయుడు రోమ్‌లో నిర్వహించిన ఫిలడెల్ఫియా ఫొటోల ప్రదర్శనంలో ఉంచారు. ఈ చిత్రాన్ని "రెడ్ అండ్ బ్లాక్" అని ప్రదర్శించింది

మొత్తంమీద శ్రీ లాల్ ప్రకృతి చిత్రాలు 40 పత్రికలు ఆయన ఫొటోలు ఫిలిపైన్ లో ఉన్నాయి. ఆయన చిత్రాలు అమెరికా, జపాన్, బ్రిటన్, జర్మనీలో మరి



శ్రీ టి. ఎస్. లాల్

పలు దేశాలలో ప్రదర్శించబడ్డాయి ఒక్క ఎస్.ఎ. మంచే ఈయనకు 15 పతకాలు లభించాయి.

1960 లో శ్రీ లాల్ హాంగ్ కాంగ్ (చెక్సస్)లో అద్భుత తన చిత్రాలతో ఒక ప్రదర్శన ఏర్పాటు చేశారు. తొలిసారిగా ఒక భారతీయుడు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనం విజయవంతమే ది తరువాత రెండేళ్ళకు ఫొటోగ్రాఫిక్ సొసైటీ అఫ్ అమెరికా అహ్వానించేటట్లు అయన ఎన్నికైనారు.

ఆయనకు లభించినవాటి అన్నిటికీ గొప్ప బహుమతి కేరళ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ అఫ్ నేచర్ ఫొటోగ్రఫీ రిబ్బనది

—కె.వి. తంగప్పన్ నాయర్

బహుదూరపు బాటసారి

"ఘంటల ఇక మనకు లేవని కంటనీరుకారుతూ గానవాణి ప్రకటించింది

ఆ వార్త అక్కడంతగానే ఆ బాలగోపాలం అలమటించింది

కొందమంది దివ్యజ్ఞి చేయకుండా కండగుండెతో పాడుకుంటూ స్వర్గంగా ఎగిసే నీ ఆత్మజ్యోతి ఇంత కొందరుగా కోడెక్కుతుందని ఎవరూ అనుకోలేదు

"జనమేమాలు" అని పాటించి "బ్రతుకేమాయె" అని పాటించి "బహుదూరపు బాటసారి" వై మహాప్రస్థానం సాగించావా నేస్తం!

"నిజమంతా కలయే" అని నిర్ణయం చేసుకొని "అలా వీధుల్లో గుడివె" చెప్పి స్నేహితులందరి సెలవు తీసుకొని తెరచాటు గాయకుడ్ని వదలకు తెరచాటుకే కొత్తంగా వెళ్ళిపోయావా నేస్తం!

కట్టిపడేసిన గానవరస్రవంతి దేవతలు కట్టుల నిండా అరిట్టుకొని పెట్టిపడేసిన సంగీత కళాకారులు అంతరంగంలోనే అట్టి పెట్టుకొని అలుపెరగకుండా అవార్డు కోసం కాలాలు నిరీక్షించి నిరాశతో నిర్వేదంగా నిష్క్రమించావా నేస్తం!

"మనిషి గతి ఇంతేనా" "మనిషి బ్రతుకింతేనా" మళ్ళీ ఒకమాట చెప్పు నేస్తం! నువు మాత్రం కనులవిందుగా కన్నీంపవుకా నీ సంగీతం వీనులవిందుగా విన్పిస్తానే ఉంటుంది

వృషవేణి గోదావరి పినాకిని తుంగభద్రా కావేరి నదీ ఇలాగలోపాటు నీ పాట మా చెవులో మారుమ్రోగుతుంటుంది మరుగునూరు లేనటం గాలి లేదనటం మలయమారుతంలా నీ పిల్లుటా మా డోలపై ప్రాణాలతో ఉంటూ మా హృదయాలను తాకుతూనే వుంటుంది లోకం నీ కేమీ ఇవ్వకపోయినా లోకానికి నీ వింతో ఇచ్చావు ఈ దాకీ తీరేది కాదు ఈ శోకం ఆరేది కాదు.

—"కరుణశ్రీ"

పుస్తకాలు

"గలీలియో"- జర్మన్ నాటకం

ఆధునిక నాటకం కోపర్నికస్‌తో ప్రారంభంకాగా, దానికి సమీపమైన పునాదులు వేసినవాడు గలీలియో భూమి విశ్వానికి కేంద్రంకాదని, తక్కిన గ్రహాలవలె భూమి కూడా సూర్యుణ్ణి చుట్టూ ఎదిక్షణం చేస్తున్నదని గలీలియో విదూషించినసత్యం క్రైస్తవ మత విశ్వాసాలకు విరుద్ధంగా వుండడంచేత. ఆనాటి క్రైస్తవ పీఠాధిపతులు గలీలియోను నానా బాధలు పెట్టారు. అందువలన ఆ సిద్ధాంతాన్ని ఉపసంహరించవలసివచ్చింది. అయినా, ఒకసారి బయల్పడిన సత్యం ఎవరెంతగా దాచి వేయజూసినా యత్నించినా దాగబోదు. కాలం గడిచినకొద్దీ మూఢవిశ్వాసాలు విచ్ఛిన్నమయినాయి. గలీలియో కనిపెట్టిన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. సిద్ధాంతాత్మం పురోగమించింది

ఈ చరిత్రాత్మకం ఆధారంగా జర్మన్ మహా రచయిత బెర్టోల్ట్ బ్రెచ్ట్ (1898-1956) "ది లైఫ్ ఆఫ్ గలీలియో" అనే నాటకం వ్రాశారు. ఆధునిక జర్మన్ నాటక కర్తలలో అగ్రగాణ్యుడు బ్రెచ్ట్ కి ఇవ్వాలి. నాజీకర్మదీ నుంచి ఎలాయితుడై ఆయన కొంతకాలం స్వదేశంలో వుండి 1949లో తూర్పు బెర్లిన్ చేరి వచ్చి స్థిరపడ్డాడు.

తొలినుంచి ఆయనని వామపక్షవాదులు, పెట్టుబడిదారీ సమాజ వ్యవస్థను, వాణిజ్యతంత్రశాస్త్రాన్ని వ్యతిరేకించే నాటకాలు వ్రాశారు. ఆయన ఉత్తమకళాకారుడు. నాటకాలందైనా, శక్తిమంతమైన మార్క్సిస్టు కవితను ఆయన వ్రాశారు (శ్రీశ్రీ వ్రాసిన 'ఏ దేశ చరిత్ర చూచినా యీరీతి—1. వెల: ఏడు రూపాయలు.]

స్థానం వారి స్థానం

పుడమిని శ్రీ వేషం ధరించి సామాన్యులకు అలవి మెప్పించడం చాలా అరుదుగా జరుగుతుంది. అన్నగారు వచ్చే ఎదవ తరం నాటకాలను విమర్శించి తాను ధరించిన శ్రీ పాత్రలో పూర్తిగా కాదాత్మ్యం చెందడం శ్రీలకంటె మిన్నగా శ్రీత్వాన్ని అభినయించడం. దీనినిచెప్పకోవడం ఒకటి స్థానం నరసింహారావుకు అయన తర్వాత ఇటీవలి కాలంలో చిదాంబరం, సత్యనారాయణశర్మకు - ఈ ఇద్దరికీ మాత్రమే తెలుగునాట చెల్లింది.

స్థానంవారు మూడు నాలుగు దశాబ్దాల పాటు శ్రీ వేషధారణలో తనకు తానేసాటిగా ప్రకాశించారు. సత్యభామ, దేవదేవి, చిత్రాంగి, మురళి, రోషనార, మదురవాణి - మరెన్నో పాత్రలను ఆయన ధరించి ఆంధ్ర రసజ్ఞులకాన్ని అలరించారు. ఆయన హావభావ విలాసాలు శ్రీలకైనా సాధ్యమా అని సందేహం కలిగించేవి. ఆయన కనుపాపలు దుమ్మాయికి గానకౌశలం కూడా తోడైంది ఎద్దాన్ని, పాటను భావయుక్తంగా.

పాడుతూ రక్తి కట్టించడంలో ఆయనకు సాటిచెప్పేవారు చాలా కొద్దిమంది అది ఆంధ్రనాటకరంగానికి ఉజ్జ్వలమైనకళం.

స్థానం వారు 1971 ఫిబ్రవరి 12 వ తేదీన తెనాలిలో మరణించారు. ఆయన సంస్మరణ చిహ్నంగా ఇటీవల స్థానంవారి స్థానం" శీర్షికతో హైదరాబాదు నటి ప్రచురణవారు ఒక పుస్తకం వెలువరించారు. నటనాచారిగా పేరుమోందిన శ్రీ ఎం ఎస్. రామాచారి దీని ప్రచురణ కర్త. ఈ పుస్తకంలో స్థానంవారిని గురించి ఈలపాట రామయ్య, లింగమూర్తి, రామమతి, పంగిడ వంటి నటులు. జేలూరు శివరామశాస్త్రి దివాకర్ల వెంకటావధాని, బుచ్చిబాబు, దూరభాష రాజమన్నారు. రావూరి సత్యనారాయణరావు వంటి పండితులు, రచయితలు. ఇంకా ఎందరెందరో అప్పుడప్పుడు వ్రాసిన ప్రశంసాపూర్వక వ్యాసాలు చేర్చి ప్రచురించారు. స్థానంవారు స్వయంగా ఆంధ్ర నాటకరంగం గురించి వ్రాసిన సమీక్ష వ్యాసం కూడా ఇందులో వున్నది. ఆయన ప్రతిభకు సమకాలికులు ఎలా ముగ్ధులయ్యారో తెలుసుకొనడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుంది

[స్థానంవారి స్థానం — ప్రతులకు: ఎం. ఎస్. రామాచారి 1-8-187 చిక్కడపల్లి, హైదరాబాదు-20 వెల అయిదు రూపాయలు.]

సహకార గృహ నిర్మాణం

1970 చివరలో అస్సోసియేషనులో సహకార గృహ నిర్మాణాలు కొలాలంపూరి, పినాంగ్‌లో జరిగిన చర్చలలో ఎది దేశాలనుంచి వాళ్ళొస్తే 35 మంది ఈ కింది విధంగా అభిప్రాయపడినారు

"ఈ ప్రాంతంలోని చాలా దేశాలు అనేక జనాభా, పారిశ్రామికీకరణ, పట్టణ ప్రాంతాలు పెరగడంవంటి సమస్యలతో బాధపడుతున్నాయి. ఇందువల్ల గృహాల కొరత, పట్టణ ప్రాంతాలలో మురికివాడలు ఏర్పడి ముదుగు ప్రాంతాల పెరుగుదల ఆరోగ్య సదుపాయాలు లేకపోవడం, పట్టణాలలో రవాణా సమస్యలు. పట్టణ ప్రాంతాలలో భూమిని సరిగా వినియోగించుకోలేకపోవడం. ఆ ప్రాంతాలలో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడం. ఇంకా ఎన్నో సమస్యలు నిర్వచించాయి"

ఈ సదస్సులో చదవబడిన అమూల్యమైన పొమ్మిది వ్యాసాలు. ఈ సదస్సులో జరిగిన సుదీర్ఘమైన చర్చల ఫలితంగా పేద పడిన ఏడేడికలను కలిపి అడ్వైజ్ ఎస్టిమేట్స్‌వారు (11/14 అసపారీరోడ్డు, న్యూ ఢిల్లీ-1) ఒక పుస్తకంగా వెలువరించారు. రీడింగ్స్ ఇన్ కొఆపరేటివ్ హౌసింగ్" అన్న పేరుగల ఈ గ్రంథం వెల 20 రూపాయలు

టౌన్‌షిప్ సింగిరోడు, సహకార గృహ నిర్మాణ సంస్థలలో పంచంపం పుస్తకాలు వారందరికీ అత్యంత ఉపయోగకరమైన భావం. అవరణయోగ్యమైన అంశాలు వున్నాయి.

కుమార సంభవం

మహాకవి కావ్యం ఎంత ప్రసిద్ధమైనదైనా దాని గురించి అందుకే ఒక్కొక్క మహాకవి కావ్యానికి ఎన్ని శతాబ్దాలు గడిచినా కొత్త వ్యాఖ్యానాలు ఎప్పటికప్పుడు వస్తూనే వుంటాయి. పుస్తకాలు రసజ్ఞత, పాండిత్యం బాగున్నందు కారణంగా ఎన్నోసార్లు కొత్త అందాలు బయల్పడుతూ వుంటాయి

కాళిదాసు రచించిన "కుమార సంభవం" కావ్యానికి ఎంతో అమూల్య వ్యాఖ్యానాలు వ్రాశారు. ఆ మహాకావ్యంలోని సొగసులను ఎత్తిచూపిస్తూ రసజ్ఞులకు విందు చేశారు. అయినా, తనివితీరక వ్యాఖ్యానాలు వ్రాసేవారు ఇంకా వ్రాస్తూనే వున్నారు. వారిలో "శ్రీ గౌరీ శంకర ప్రణయరస తరంగిణి" పేరుతో వ్యాఖ్యాన గ్రంథాన్ని ఇటీవల వెలువరించిన పండిత కోమాటి వెంకట నరసింహరాజు ఒకరు

హృదయస్పర్శగా వర్ణనలో ప్రారంభమయ్యే ఈ మహాకావ్యంలో కాళిదాసు తన తపశ్శక్తి కినంతటిని గుప్తించాడు. దీనిలో వర్ణనాత్మకమైన కొన్ని శ్లోకాలను వదిలిపెట్టి కథాగమనం చదివినట్లుండా వ్యాఖ్యాత ఈ గ్రంథం రచించడం మూల అన్వయక్రమం ప్రతిపదార్థం. అర్థం నాలుగు అంశాలతో ఈ పుస్తకమిది దీనిలో ఎన్నో సిద్ధాంతాత్మకమైన భావాలు. అవరణయోగ్యమైన అంశాలు వున్నాయి.

(మిగతా 4 వ కాలంలో)

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

నంముల బలహీనతకు, అక్కల నిస్తేజమునకు, శ్రమ వ్యక్తులనమునకు ప్రత్యేక నుఖవ్యాధులకు చికిత్స చేయబడును

పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి

డా॥ రాయ్ గుప్త రోగముల నిపారణ నిపుణులు

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3 ఫోన్: 74658

సంప్రతించువేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు

| ఆదివారం అస్వస్థత పనిచేయును |

"గడుసుదనం"



నెలాఖరుకు అదనంగా 110 మెగావాట్ల విద్యుచ్ఛక్తి

ఉత్పత్తి కాగలదని ముఖ్యమంత్రి వెల్లడి

విశాఖపట్టణం, ఫిబ్రవరి 23— కొత్త గూడెంలో మరొక జనరేటర్ పని ప్రారంభించడంతో ఈ నెలాఖరుకు రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి 110 మెగావాట్లు పెరగనుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడ ప్రకటించారు

ఆగస్టునాటికి మరొక 110 మెగావాట్ల జనరేటరు ఉత్పత్తి ప్రారంభించగలదని అన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడే కేంద్ర విశ్వవిద్యాలయానికి రెండు క్యాంపస్‌లు వుంటాయని. ఒకటి ఆంధ్రలో, మరొకటి రాయలసీమలోను వుంటాయిని వివరించారు.

ఉక్కు ఫ్యాక్టరీ అవసరాలకు సిమెంట్ కర్మాగారం స్థాపన

ఉక్కు ఫ్యాక్టరీ అవసరాలు తీర్చడానికి గాను విశాఖపట్టణంలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పడగలదని ముఖ్యమంత్రి అన్నారు

కేంద్ర ఉక్కు వ్యవహారాల కార్యదర్శి శ్రీ వదూద్‌ఖాన్‌తో చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు అవసరాలు తీర్చడానికి మోదెర్లలో సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పడం జరుగుతుందని అన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపనకు కనీసం 15 కోట్లు అవసరమవుతుందనీ, అందులో 1500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ముఖ్యమంత్రికి వివరించారు.

అనంతగిరి సమీపంలో అల్యూమినియం ఫ్యాక్టరీ

బాక్సైట్ ఖనిజం గనులు పుష్కలంగా వున్న అనంతగిరి పరిసరాలలో రెండు వందల కోట్ల వ్యయంతో అల్యూమినియం పరిశ్రమను నెలకొల్పే ప్రతిపాదన పరిశీలనలో కలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మొన్న శృంగవరపుకోటలో రిగిన సభలో ప్రకటించారు.

తన పర్యటన ప్రధాన లక్ష్యం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఎలా జరుగుతున్నదో పరిశీలించడమేనని వివరించారు.

దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, విశాఖపట్టణంలో నెలకొల్పే పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీ భాటం శ్రీరామమూర్తి మాట్లాడుతూ, వివిధ స్థాయిలలో కనీస అవసరాలను తీర్చే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.

సభకు శ్రీ అందాజ్ జనతిరాజు అధ్యక్షత వహించగా, శ్రీ కె.వి.ఎస్. ఎద్దనపల్లి [illegible] చేస్తారు.

విశాఖ రేవుద్వారా వాణిజ్యాభివృద్ధి

విశాఖపట్టణం రేవును ఇతోధికమైన వ్యాపారాన్ని సంపాదించిపెట్టడానికి ఎలుకు బదికి ఉపయోగించవలసినదని విశాఖపట్టణ పోర్టుట్రస్టు చెయిర్మన్ శ్రీ వి. కె రావు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు

గుంటూరు జిల్లాలో ఉత్పత్తి అయ్యే పొగాకు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో ఉత్పత్తి అయ్యే సరకులు ఇతర రేవుల ద్వారా ఎగుమతి అవుతున్నాయని వివరించారు.

ఉద్యోగుల ప్రదర్శన

రేపు అధికారులతో చర్చలకు ముఖ్యమంత్రి వెళ్ళగానే వందలాదిమంది ముందికి వాకిలిలో నినాదించేశారు, వారిలో ఉద్యోగులు పోస్టు ఆఫీసు ఎదుట ప్రదర్శన జరిపారు

భూమికి యజమానులు కానివారివద్ద నుంచి అదే పనులు చేయడానికి ప్రయత్నించగా, అందులో నినాదించేశారు కొందరు అందులు తిరస్కరించడంలో వారిని వారంలో ఉద్యోగం తీసివేశారు. వారిలో ఉద్యోగులు పోస్టు ఆఫీసు ఎదుట ప్రదర్శన జరిపారు

ఇదివరకే అయిదు సంవత్సరాలకు పైబడి ఆసక్తి గలిగిన వ్యవసాయదారులు ముందుగా ఎమిత్ బి. టి. ఓ వద్ద తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కాళహస్తిలోని వ్యవసాయదారుల కిషణ సంఘం వారు కోరుతున్నారు.

'పరిశ్రమల స్థాపనకు ధనాఢ్యులు ముందుకు రావాలి'

ఆవులపాలెం సభలో మంత్రి శ్రీ బసిరెడ్డి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అవులపాలెం, ఫిబ్రవరి 23— పశ్చిమ పారిశ్రామికీకరణకు ప్రభుత్వం కంకణం కట్టుకొన్నదని, అయితే పరిశ్రమలపై పెట్టుబడి పెట్టడానికి ధనవంతులు ముందుకు రావాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఇక్కడికి 25 మైళ్ళ దూరానగల అవులపాలెంలో ఇటీవల జరిగిన బహిరంగసభలో విజ్ఞప్తిచేశారు.

పరిశ్రమల స్థాపనవల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదని అన్నారు.

పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె ఎల్ నరసింహారావు మాట్లాడుతూ, పరిశ్రమలు నెలకొల్పడానికి కోనసీమలో పుష్కలంగా వున్న ముడిసరుకుల గురించి వివరించారు.

డాక్టరు వి. ఎస్. రాజు మాట్లాడుతూ, వున్న ముడిసరుకులతో కోనసీమలో పరిశ్రమలు నెలకొల్పడానికి కలిగిన అవకాశాలను వివరించారు

శ్రీ ఎమ్ వి ఎస్ సుబ్బరాజు వినతి పత్రాలకి సమాధానం చెబుతూ కోనసీమలో పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరు కార్యాలయాన్ని నెలకొల్పే ప్రతిపాదనను పరిశీలించగలమని అన్నారు

శ్రీ కె రామకృష్ణరాజు వందనసమర్పణ గావించారు.

విజయనగరంలో పాల ధర పెరుగుదల

(ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఫిబ్రవరి 23— రామభద్రపురం పాలశీతల కేంద్రం నుంచి విజయనగరం ఎట్టణానికి ప్రస్తుతం సప్లయి చేస్తున్న పాల ధరను గత ఏడవ తేదీనుంచి 1.40 నుంచి 1.50 రూపాయలకు పెంచారు పాల సేకరణ ధర పెంచడంవల్ల అమ్మకం ధర పెంచారు.

ఎట్టణంలోని 12 కేంద్రాల ద్వారా ప్రస్తుతం 600 లీటర్ల పాలు అమ్ముతున్నారు. వచ్చే మార్చి 1 వ తేదీనుంచి కార్డుపై సరఫరా చేసే ఎద్దతిని ప్రవేశపెడుతున్నారు పాల సేకరణనుకూడా 700 లీటర్లకు పెంచుతారు. పాలకార్డులు విజయనగరంలోని పోస్టు ఆఫీసు వద్దనుంచి పొందవచ్చు.

కపిలేశ్వరపురంలో వేయి మందికి నేత్ర పరీక్షలు

(ఆంధ్రజ్యోతి విలేకరి)

కాపిలేశ్వరం, ఫిబ్రవరి 23 — తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురంలో ఉచిత నేత్రచికిత్సా శిబిరాన్ని మండపేట లయన్సు క్లబ్బువారి ఆధ్వర్యాన నిర్వహించారు. 40 లక్షల శ్రీ జలను సర్వారాయుడు ప్రారంభోత్సవం చేశారు. డాక్టరు పి. శ్యామమోహన్ వెయ్యి మంది నేత్రాలను పరీక్షించారు 102 మందికి ఆపరేషన్లు చేశారు

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహణకు లయన్స ఖజ్రుషు తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎస్. వి పి కె సత్యనారాయణరావు భరించి చికిత్సలు చేయించుకున్న రోగులకు భోజన, వసతి సౌకర్యాలనుకూడా కలుగజేశారు

శిబిరం ముగింపు సందర్భంగా కపిలేశ్వరంలో మండపేట లయన్సు క్లబ్బు ప్రెసిడెంటు డాక్టరు కంటిపూడి పిరరాఘవ చౌదరి అధ్యక్షతన సభ జరిగినది సభలో కపిలేశ్వరపురం సమితి అధ్యక్షులు శ్రీమతి బలను రాజరాజేశ్వరమ్మ లయన్సు క్లబ్బు వారిసేవలను కొనియాడారు.

సి డి ఓ శ్రీ వెంకట్రావు లయన్సు క్లబ్బు వారి సేవలను శ్రీ ప్రభాకర రావు శ్రీమతి సుబ్రహ్మణ్యం డాక్టరు చంద్రదేవి సేవలను శ్రీ సత్యనారాయణ సహకారాలను కొనియాడుతూ ప్రసంగించారు.

శ్రీమతి బలను విశాలాక్షమ్మ రోగులకు కండ్ల అద్దాలను బహూకరించారు.

శిబిర రాజరాజేశ్వరమ్మ అధ్యక్షుగా సేవచేసిన కార్యకర్తలకు నానిక దాక్షారామమూర్తి రామచంద్రరావు తదితర కార్యకర్తలకు బహుమతులను పంచారు.

జయరామపురంలో నక్సలైట్ల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, ఫిబ్రవరి 23— స్పెషల్ బ్రాంచ్‌వారు అందచేసిన సమాచారాన్నిబట్టి, శ్రీకాకుళం జిల్లాలో నాలుగు కేసులలో ప్రత్యక్ష సంబంధం కలిగి, 1969 నుంచి నక్సలైట్లుగా అజ్ఞాతంగా వుండి, ప్రస్తుతం గిద్దలూరు సమీపాన జయరామపురంలో వైద్య వృత్తి చేస్తున్న నెల్లూరు జిల్లా కొమ్మాడి అలూరా పారిపల్లెకు చెందిన శ్రీ పూరి రామకృష్ణయ్యను, లతని భార్య శ్రీమతి రమణమ్మను పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. బలరామకృష్ణ తగిన బందోబస్తుతో వెళ్ళి 17 వ తేదిన అరెస్టు చేశారు

జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు శ్రీ సి పి రాఘవయ్య వారిని రిమాండు చేశారు

మార్కాపురం డి ఎస్ పి శ్రీ దాల కిషన్ పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతున్నది.

గూడూరులో 12 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు ఫిబ్రవరి 23— ఇక్కడికు సుమారు 18 మైళ్ళ దూరంలో వున్న గూడూరు గ్రామపద్దతి బుధవారంనాడు బోయలకు, హరిజనులకు చెందిన ఎన్నైదు మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఉభయ వర్గాల మధ్య దీర్ఘకాలంగా కక్షలు వున్నాయి గత 10 వ తేదీ ఉదయం ఉభయవర్గాల మారణాయుధాలు ధరించి. ఎదురుగా రాళ్ళు విసురుకోవడం ప్రారంభించారు.

ఆ సమయంలో అక్కడ వున్న పోలీసులు, సంఘర్షణ జరుగుతుందన్న అనుమానంతో మూడు రోజుల్లో కాల్పులు జరిపారు. దానితో ఉభయ వర్గాలు చెదిరిపోయాయి.

గూడూరు నుంచి తిరిగివచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చెంచయ్యలు ఎరిసీతి అదుపులో వున్నట్లు తెలియజేశారు

తంతి,తపాలా ఉద్యోగులధరణ

కర్నూలు, ఫిబ్రవరి 23— ఎక్స్ట్రా డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరవు భత్యం ఇవ్వాలని కోరుతూ నిన్న కేంద్ర పోస్టాఫీసు సమీపంలో తంతి తపాలా ఉద్యోగులు ధరణ జరిపారు.

రాష్ట్ర ఉద్యోగుల వేతనాల సవరణ

ప్రభుత్వానికి శ్రీ వి. బి. రామకృష్ణారావు వివరణ

హైదరాబాదు ఫిబ్రవరి 23— జాతీయ స్థాయిలో అంగీకరించబడిన కనీసవేతనాన్ని ప్రాతిపదికగా చేసికొని ఉద్యోగుల వేతనాలను సవరించాలని రాష్ట్ర ఎల్ ఇ. ఓల సంఘం అధ్యక్షులు శ్రీ వి బి రామకృష్ణారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

అయన ఒక ప్రకటన చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఎంతవరకు కనీస వేతనాన్ని నిర్ణయిస్తే ఆ మేరకు వేతనాలు సవరించడం అవసరమని అయన పేర్కొన్నారు

కేంద్ర ప్రభుత్వంతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు ఇతర భత్యాలు అయినా చెల్లించడం వాటి విధి అని శ్రీ రామకృష్ణారావు వివరించారు

అధికార భాషపై ప్రాంతీయ మహాసభలు

26న కర్నూలు సభకు ముఖ్యమంత్రిచే ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 23— రాష్ట్రభాషా ప్రచార సమితి అధికార భాషపై ఎర్పాటు చేసే మూడు ప్రాంతీయ మహాసభలలో మొదటి మహాసభకు కర్నూలువద్ద వచ్చే 26వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జి వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు

కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలనుంచి ప్రతినిధులు హాజరయ్యే ఆ సభకు సమితి అధ్యక్షులు శ్రీ టి హయగ్రీవాచారి అధ్యక్షతవహిస్తారు

జిల్లా స్థాయిలో ఎదురవుతున్న తెలుగు ఉద్యోగులకు కి తీసుకోవలసిన చర్యల గురించి ఆ మహాసభ చర్చిస్తుంది.

మిగిలిన రెండు ప్రాంతీయ మహాసభలలో ఒకటి ఎలూరులో, రెండవది వరంగల్లులో జరుగుతాయి

రాష్ట్ర ఉద్యోగుల సమ్మె

ప్రభుత్వానికి సర్వీసు సంఘాల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 23— రాష్ట్ర ఉద్యోగుల సర్వీసు సంఘాలు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేశాయి. ఉద్యోగులు తమ సమ్మెను విరమించుకోవడానికి ప్రభుత్వం ఒక ఆమోదయోగ్య పరిష్కారం చూపాలని ఆ విజ్ఞప్తిలో కోరాయి.

టిక్కు ప్రమాదం: ఆర్గురి దుర్మరణం

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 23— మొన్న ఇక్కడికి సుమారు 80 కిలోమీటర్ల దూరంలో జలాల్‌పూర్ సమీపంలో సంభవించిన లారీ ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం చెందారు.

లారీ బోల్తాపడిగా జరిగిన ఈ దుర్ఘటనలో డ్రైవరు 50 మంది గాయపడ్డారని. వారిలో 20 మంది ప్రమాదస్థితిలో వున్నారని ఇక్కడకు అలస్యంగా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఈ లారీలో పాతకాంగ్రెసు అభ్యర్థి తరపున ప్రచారం చేయడానికి వరంగల్‌కు తీసికొని వెడుతుండగా ఈ విషాద సంఘటన జరిగినట్లు తెలియవచ్చింది. గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు

903 పాక్ యుద్ధ ఖైదీలు స్వదేశం తరలింపు

జలంధర్ ఫిబ్రవరి23— పాకిస్థాన్ వద్ద 903 మంది వాక్ యుద్ధ ఖైదీలను. వారిలను వేడు పాకిస్థాన్‌కు అప్పగించినట్లు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

అన్ని దేశాలతోను స్నేహ సంబంధాలు

భారతదేశ విధానమని ప్రధాని శ్రీమతి గాంధి వివరణ

రాయిబరేలీ, ఫిబ్రవరి 23— ఈ పెట్టు ప్రెసిడెంట్ నాదమ్ భారతదేశం పర్యటించడుకు ప్రధాని శ్రీమతి గాంధి నిన్న హర్షం వెలిబుచ్చారు. భారతదేశానికి అన్ని అభివృద్ధి దేశాలతోను గట్టి స్నేహ సంబంధాలు వున్నాయని ఆమె అన్నారు.

ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్ని దేశాలతోను, ప్రత్యేకించి వర్తమాన దేశాలతో స్నేహ సంబంధాలు కలిగి వుండాలని భారత దేశం కోరుకున్నదని ప్రధాని చెప్పారు. భారతదేశపు శాంతి, స్నేహ విధానం జయప్రదమైందని రుజువైందని ఆమె అన్నారు.

వర్తమాన దేశాలపై వత్తిడి తీసుకురావాలని కొన్ని పెద దేశాలు చూస్తున్నాయని. అందువల్ల వర్తమాన దేశాలు సమైక్యంగా, అప్రమత్తంతో వుండాలని శ్రీమతి గాంధి చెప్పారు.

అశ్లీల రహితంగా చిత్రాల నిర్మాణం

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— అశ్లీలరహితంగా, ఆరోగ్యకరమైన చిత్రాలను నిర్మించాలన్న ధోరణి దేశంలో ప్రబలుతున్నట్లు కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఐ కె. గుజ్రాల్ నిన్న లోకసభలో తెలియజేశారు.

అశ్లీల అసభ్య, హింసకరం దూరంగా కొత్త ధోరణులతో ఆరోగ్యకరమైన ఎంతో చిత్రాల నిర్మాణానికి పెద్దమొత్తంలో చిత్రాలు ముందుకు వస్తున్నారని ఈ అంశాలను కలివ్వకుండా నిర్మించిన చిత్రాలు విడుదల మయ్యాయని అయన చెప్పారు

రాజ్యసభ ఆమోదించిన పి మాట్రాస్ (రెండవ) సవరణ బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ గుజ్రాల్ పైవిషయాలు చెప్పారు

శ్రీ బ్రహ్మజీరావు సస్పెన్షన్ ఉత్తర్వు హైకోర్టుచే రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 23— విజయనగరం సబ్ డివిజన్‌లో రోడ్డు ఎక్సైజ్ అమలుకు సంబంధించిన విషయంలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె బ్రహ్మజీరావును సస్పెండ్ చేస్తూ ఎండాయితీ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ జారీచేసిన ఉత్తర్వు చెల్లదని రాష్ట్ర హైకోర్టు నిన్న తీర్పు చెప్పింది

రిట్ పిటిషన్‌ను అనుమతిస్తూ న్యాయమూర్తి శ్రీ పి శ్రీరాములు అంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ నియంత్రణల ఎకారం పిటిషనరును సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి మాత్రమే వుందని చీఫ్ ఇంజనీరుకు అటువంటి అధికారంలేదని చెప్పి, సస్పెన్షన్ ఉత్తర్వును రద్దు చేశారు

యానాంలో ఉద్రుతంగా ఎన్నికల ప్రచారం

కాకినాడ, ఫిబ్రవరి 23— రేపు పుదుచ్చేరి శాసనసభకు జరుగనున్న ఎన్నికలను పురస్కరించుకొని యానాంలో ఇప్పుడు ఇంటింటి ఉధృత ప్రచారం జరుగుతున్నది

ఇక్కడికి 25 కిలోమీటర్ల దూరంలో వున్న యానాంలో 11000 మంది జనాభా వుండగా, వారిలో దాదాపు 6 వేల మంది ఓటర్లు వున్నారు. వారిలో అయిదవవంతు హరిజనులు నర్గవంతు బెస్తవారు వున్నారు

కాంగ్రెసురపున శ్రీ ఎం. సత్యమూర్తి డి ఎం కె మద్దతుతో ఇండిపెండెంట్‌గా శ్రీ కె. ఎడుకొండ ఎడి ఎం కె అభ్యర్థి శ్రీమతి జయలక్ష్మి పోటీచేస్తున్నారు అయితే ప్రధానమైన పోటీ కాంగ్రెసు ఇండిపెండెంటు అభ్యర్థుల నడుమనే జరుగుతున్నది శ్రీ ఎంకరామ్ సస్పెండయిన అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు అంతేకాకుండా మొదటి నుంచి యానాం నియోజకవర్గానికి అయనే వ్రాతి నిధ్యం వహిస్తూ వస్తున్నారు.

కడచిన ఎన్నికలలో శ్రీ ఎంకరామ్‌తో పోటీచేసి 458 ఓట్ల తేడాతో ఓడిపోయిన కాంగ్రెసు అభ్యర్థి ఇప్పుడు ఆయనకు అనుకూలంగా చురుకుగా ప్రచారం చేస్తుండడం ఒక విశేషం

కాంగ్రెసు, ఇండిపెండెంటు అభ్యర్థులు రెండుపూటా కూడా కాకినాడకు చెందిన వారే ఓటర్లలో ఈ రెండు లాలకి చెందినవారు దాదాపు 1200 మంది వున్నారు

కాంగ్రెసు అభ్యర్థి అనుచరులు ఆంధ్ర కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు తోట రామస్వామి, ఎం.పి. కృష్ణారావు ఎత్తిన మర్రావు ప్రభృతులు ప్రచారం చేశారు ఎ డి.ఎం కె అభ్యర్థి శ్రీమతి జయలక్ష్మి తరపున తెలుగు సీనియర్ నటుడు శ్రీ నాగభూషణం ప్రచారం చేశారు

నేటి రాత్రితో ఎన్నికల ప్రచారం ముగియనున్నది

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు నామినేషన్లు

లోకసభచే సవరణ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి సంబంధించి ప్రయోజన రహితంగా నామినేషన్లు వేయడం ఎన్నికల దావాలు వేయడాన్ని నిరోధించే బిల్లును లోకసభ మొన్న ఆమోదించింది

సవరించబడిన ప్రస్తుత బిల్లు ప్రకారం అభ్యర్థులు డిపాజిట్లు ఎక్కువ చెల్లించవలసి వుంటుంది, ఎక్కువమంది ఎం.పి ల మద్దతు కూడా అవసరమవుతుంది డిపాజిట్ కింద 2500 రూపాయలు చెల్లించి కనీసం 20 మంది ఎం. పి ల మద్దతు పొందవలసి వుంటుంది.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. జి మావలంకర్, ఉన్నత ఎదవులను ఆశించడానికి ప్రతి పౌరునికి హక్కు వున్నదని ఈ బిల్లు ప్రాథమిక హక్కులకు విరుద్ధమైనదిగా పేర్కొంటూ బిల్లుపై వోటింగ్ జరగాలని కోరారు

బిల్లుకు అనుకూలంగా 63 వోట్లురాగా, వ్యతిరేకంగా 17 వోట్లు వచ్చాయి.

తూర్పు గోదావరి ఏజన్సీ సర్వే సిబ్బంది "కోర్కెల దినం"

("ఆంధ్రజ్యోతి విలేకరి)

కాకినాడ, ఫిబ్రవరి 23— ఆంధ్రప్రదేశ్ స్వర్వే ఫ్రాయిస్ అసోసియేషన్‌కు చెందిన తూర్పు గోదావరి జిల్లా ఎజన్సీ యూనిట్ ఉద్యోగులు ఇటీవల యూనిట్ ప్రెసిడెంటు శ్రీ ఎ నైనెప్ అధ్యక్షతన సమావేశమై "కోర్కెల దినం" జరిపారు.

ఎది కోర్కెలతో వారు వివిధ తీర్మానాలను ఆమోదించారు.

యూనిట్ కార్యదర్శి శ్రీ వెన్నా సత్యనారాయణ ఉద్యోగుల కోర్కెల అవసరతను వివరించారు.

ఇదే ఉద్యోగుల "మెయింటెనెన్సు యూనిటే" ఏలూరు ప్రాంతీయ ప్రెసిడెంటు శ్రీ కర్రి సీతారామరావు అధ్యక్షతన సమావేశమై తమ ఎది కోర్కెలను తక్షణమే తీర్చవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

అన్నవరం దేవస్థానం

పిఠాపురం, ఫిబ్రవరి 23— తూర్పు గోదావరిజిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఉద్యోగులు మొన్న సమావేశమై దేవస్థానం ఎడ్మినిస్ట్రేటరు అసోసియేషన్‌కు ఈ కింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ అరిశెల అప్పన్నదొర ఉపాధ్యక్షులు శ్రీ గిన్నం వెంకటసుబ్బారావు కార్యదర్శి, శ్రీ పలా సింహాచలం, సహాయ కార్యదర్శి: శ్రీ బండారు లక్ష్మణరావు.

కావలి తాలూకా రచయితల సంఘం

కావలి ఫిబ్రవరి 23— కావలి తాలూకా రచయితల సంఘం ఇటీవల ఇక్కడి ఎస్ కె డిగ్రీ కళాశాలలో నెల్లూరు జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ అవిలి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశం జరిగింది

ఈ సంఘానికి తాలూకా సి కె కుటుంబరావు ప్రారంభోత్సవం చేశారు. కవి సమ్మేళనం శ్రీ వై. వి వెంకటరత్నం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది

సభలో శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి శ్రీ ఎస్ వి జోగారావు, శ్రీ అరి అనంతపద్మనాభరావు శ్రీ కొండపిటి రామకృష్ణయ్య ప్రసంగించారు

ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు శ్రీ డి రామచంద్రారెడ్డి అధ్యక్షులు శ్రీ ఎస్ వి జోగారావు, ఉపాధ్యక్షులు శ్రీ ఇంద్రగంటి, శ్రీమతి లలిత రామకృష్ణ, కార్యదర్శులు శ్రీ వి. వి వెంకటరత్నం శ్రీ ఎస్వీ జోగారావు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులు: శ్రీమతి డి జానకమ్మ శ్రీమతి డి జయమ్మ కోశాధికారి దాసరి వి శంకరరావు పరిపాలకులు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

371 కోట్ల 51 లక్షల మేరకు పొదుపు: లోకసభలో ఆర్థిక మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— ప్రజల్లో పొదుపు చేయడానికి వివిధ సంస్థలు, ఎత్తుగడలు అనుసరించిన పొదుపు పథకాలవల వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 371 కోటు 51 లక్షలు అదా అయింది.

ఈ సంవత్సరం 400 కోట్లు అదా చేయాలని లక్ష్యం.

లోకసభలో ఒక ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ ఆర్థిక శాఖ వ్యయం విభాగంవల్ల 159 కోట్ల 45 లక్షలు అదా అయిందని అన్నారు.

రాష్ట్ర ప్రణాళికలకు కేంద్రం చేసే సహాయంలో తగ్గింపు పరిణామంగా 93 కోట్ల 48 లక్షల మేరకు జరిగిన అదా కూడా 159 కోట్ల 45 లక్షలలో వుంది. అంతేగాక అయిదవ ప్రణాళిక ప్రారంభ ఖర్చు క్రింద 30 కోటు, ఉద్యోగ ఎదకం క్రింద 34 కోట్లు కూడా ఆ మొత్తంలో వుంది

నరసాపురంలో కాలేజి విద్యార్థుల ఆటల పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఫిబ్రవరి 23— పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం శ్రీ యుర మరి నారాయణమూర్తి కళాశాలలో ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్సును తొమ్మిది రోజులపాటు నిర్వహించారు.

ఫుట్‌బాల్. మచిలీపట్నం నోబుల్ కళాశాల. క్రికెట్. విజయవాడ ఎ. ఎల్ కళాశాల వాలీబాల్: భీమవరం డి ఎన్ ఆర్. కళాశాల బాస్కెట్‌బాల్: విజయవాడ ఎ ఎల్. కళాశాల. బాల్ బ్యాడ్మింటన్ నరసాపురం వై.ఎన్. కళాశాల.బాడీ మచిలీపట్నం హిందూ కళాశాల కో.కో:మచిలీపట్నం హిందూ కళాశాల. షటిల్ బ్యాడ్మింటన్: నరసాపురం వై. ఎన్. కళాశాల టేబిల్ టెన్నిస్: విజయవాడ ఎ ఎల్ కళాశాల చదరంగం: విజయవాడ ఎస్.ఆర్.ఆర్.. సి. వి. ఆర్. కళాశాల. గెలుపొందినట్టు ప్రకటించారు.

హాకీ. విజయవాడ ఎ ఎల్ కళాశాల. ఏలూరు సి ఆర్. ఆర్. కళాశాల వారికి డ్రా అయ్యింది ఉభయ టీములను చీరాలలో సెంట్రల్ జోన్ టోర్నమెంట్సులో పాల్గొనడానికి అనుమతించారు

తాడేపల్లిగూడెంలో దరపరలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 23— నిత్యావసర వస్తువుల ధరలు ఇక్కడి పెరుగుతూనే వున్నాయి. గత 17 వ తేదీన కొన్ని వస్తువుల దోసు ధరలు ఈ విధంగా వున్నాయి

ధాన్యం (75 కిలోలు): అక్కు.బ్బు- 65. జడుపు, బి ఆర్-8 62 నుంచి 65. మసూరి 68 సన్నకృష్ణకాటుకలు.70 రూపాయలు.

బియ్యం (74 కిలోలు): అక్కు.బ్బు- 93 నుంచి 95 రూపాయలు

ఎప్పులు (క్వింటాల్) కొనగలు-240. ఎప్పు-290. కందులు.164. పప్పు-225. పెసలు 185 ఎప్పు-240 మినుములు.180 నుంచి 200. ఆవలు-125. మినుపపప్పు (90) కిలోలు) 185 రూపాయలు.

ధనియాలు (40 కిలోలు) 115. మిరప కాయలు (10 కిలోలు) 45 చింతపండు (10 కిలోలు) 25 నుంచి 32 రూపాయలు. బెల్లం-120 నుంచి-170 ఇండ్లసోలి 375. మార్కెటల్ అక్కు.బ్బు (క్వింటాల్) 800 రూపాయలు

నువ్వులు 75 కిలోలు-305 నువ్వుల నూనె (10 కిలోలు) 95. వెదురు పిసగ (44 కిలోలు) 80 నుంచి 100 వెదురు పిసగనూనె 10 కిలోలు) 78 రూపాయలు.

బుడుకుప్పు (40 కిలోలు) 120 రూపాయలు

ఫిబ్రవరి మొదటి వారంలోనే ధాన్యం, నిమ్యం ధరలు పెరిగి. గా పెరగడంతో ఎక్కువ మంది ప్రజలు అన్నులకోసం బస్తాలు దేరుతున్నారు ఎక్కడ గోదావరి జిల్లాలో అశాంతి బయలుదేరుతుందని భయపడుతున్నారు.

అగ్నిప్రమాదం

25 దుకాణాలు దగ్గం: రెండు లక్షల ఆస్తి నష్టం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 23— మొన్న అర్ధరాత్రి ఇక్కడ జరిగిన అగ్నిప్రమాదంలో 25 షెడ్లు దగ్ధమయ్యాయి. ఈ షెడ్డులలో బట్టలు, ఎప్పులు, తూరగాయలు వున్నాయి సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టమై వుంటుందని అంచనా వేస్తున్నారు. స్థానిక ఆదివారం మార్కెట్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. దాదు సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. తణకుకుచెందిన అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలను అదుపుచేయడంలో తోడ్పడినారు

సంధ్యాలలో అగ్నిప్రమాదం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

సంధ్యాల, ఫిబ్రవరి 23— ఇక్కడ హరిజనవాడలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఒక లక్ష రూపాయల విలువల గుడిసెలు, గడ్డివాములు దగ్ధమయ్యాయి సుమారు ఎనిమిది ఇండ్లు సమీపంలో పొరుగునున్న దివుబుడ్డి అంటు కోవడంవల్ల ఈ అగ్నిప్రమాదం జరిగింది. 75 గుడిసెలు, 35 గడి వాములు దగ్ధమయ్యాయి

వెంటనే ఫైరు అధికారి శ్రీ జి పాండురంగారావు నాయకత్వాన అగ్నిమాపకదళం వచ్చి మంటలను అర్పివేసి డి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, మునిసిపల్ కమిషనరు ఆగ్రమాదంజరిగిన ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు మునిసిపల్ హైస్కూలులో వసతి సౌకర్యం కల్పించారు. స్థానిక లయన్స్ క్లబ్‌వారు అన్నదాతలకు భోజ

ఎ వయస్సులోనైనా యౌవనోత్సాహంకు
ఎముకలకు బలమైన శక్తినిచ్చి జీవితానికి
జండూ వారి
స్ట్రైనెక్స్
[మాత్రలు]

అన్ని వయస్సు - స్త్రీ, పురుషులు సంపూర్ణ జీవితానికి అమూల్య దౌషధం. ప్రాచీన భారతీయ వైద్యులు నిర్ణయించిన మెరుకు అమూల్య మూలికలతోను, ఖనిజలోహాదులతోను నిరంతర పరిశోధనలుచేసి తయారుచెయ్యబడినది. స్ట్రైనెక్స్ జీవిత మాధుర్యానుభవానికి తగు శక్తిని ప్రసాదిస్తుంది. మీలో స్ట్రైనెక్స్ ఎంతటి మార్పునైనా తెస్తుంది.

స్ట్రైనెక్స్‌తో నవయౌవనాన్ని పొందండి.

10 మాత్రలుగల స్ట్రిప్పు ప్యాకింగులలో లభిస్తుంది.

జండూ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్,
బొంబాయి-400 025. ఇండియా.
ఇండియా అంతటా కెమిస్టు లందరివద్ద లభించును.

సేల్సుడిపో : 3-2-840 కాచిగూడ, వీరేశలింగం రోడ్. హైదరాబాద్-27.

స్టాకిస్టులు : 1) మెసర్స్ వసంత్ మెడికల్ స్టోర్సు, 4-4-239, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్. 2) మెసర్స్. డి. జె. ఎకిక్ అండ్ కో, జమ్మి మస్జిద్ దగ్గర, సికింద్రాబాద్.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
సైజులో మార్పు
పాఠకులకు, ఏజెంట్లకు, మా శ్రేయోభిలాషులకు మనవి

ఇటు తమిళంలోను, అటు హిందీలోను, ఇంకా ఇతర దేశీయ భాషలలో, సచిత్ర వారపత్రికలు అన్నీ, ఒకే సైజును అంటిపెట్టుకొనకుండా, పలు రకాల సైజులలో వెలువడుతూ, పాఠకుల ఆదరాభిమానాలను చూరగొంటున్నాయి.

వర్షకాలపు వరదలు కనీవిని ఎరుగని కాగితపు కొరత సంక్షోభంలో పడిన ఈ సమయంలో, సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు 96 పేజీలతో 60 పైసల వెలకే మా వారపత్రికను, ప్రస్తుతం వెలువడుతున్న 1/4 డెమ్మి సైజులో కాక 1/8 డెమ్మి సైజులో, మధ్యకుట్టుతో, అకర్షణీయంగా వెలువరచ వలసిందిగా మనవి చేస్తున్నాము. దేశంలోని ఇతర భాషలలో 1/8 డెమ్మి సైజులో వెలువడే వారపత్రికలను పాఠకులు విశేషంగా ఆదరిస్తున్నారు, అభిమానిస్తున్నారు, అదేవిధంగా ఇకపై 1/8 డెమ్మి సైజులో అనేక నవ్యాకర్షణలతో వెలువడనున్న ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికనుకూడా పాఠకులు కడు అభిమానించి ఆదరించగలరని ఆశిస్తున్నాము, మా యీ నూతన ప్రయత్నంలో ఏజెంట్లు, ప్రకటనకర్తలు సహకరించాలని విశ్వసిస్తున్నాము.

తెలుగులో వెలువడుతున్న ప్రముఖ వారపత్రికలన్నీ, సైజులోనే కాక వివరణలో కూడా ఒకే మూసలో పోసినట్లు వుండటంచేత, సైజుతోపాటు లోపలి వివరణలలో సైతం గుణాత్మకమైన కొన్ని కొత్త మార్పులతో క్రమక్రమంగా ప్రవేశపెట్టి విశ్వసించాము.

1/8 డెమ్మి సైజులో, 96 పేజీలతో, ధరలో మార్పులేకుండా శ్రీ రామనవమి చిత్రంతో 5-4-74 శ్రీరామ నవమి పండుగ సంచిక, కొత్త రూపాన్ని ధరించి మీ కరకమలాలను అలంకరించబోతున్నది.

ఎప్పటివలెనే రచయితలు, రచయిత్రులు, పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు మాతో సహకరించి మాకు చేయూతనిస్తారని ఆశిస్తున్నాము.

— ఎడిటర్.

యాదగిరి గుట్ట పైన రాజగోపుర నిర్మాణము

శ్రీ స్వామివారి ఆలయమునకు పశ్చిమ భాగమున రాజగోపురము దక్షిణాది శిల్పులతో మహా సుందరముగాను చిత్ర, విచిత్రములైన చెక్కడములతో నిర్మించుటకు దేవస్థానం వారు నిర్ణయించి పని ప్రారంభించినారు. ఈ నిర్మాణము గొప్ప వ్యయముతో కూడినది. శాశ్వతమైన భగవత్కార్యము. ఉదారులైన త్యాగరసులు 1,116-000 రిక్కువగాకుండా సమర్పించినచో వారి గోత్ర నామములతో రాజగోపురముపై శిలాఫలకపై చెక్కియుంచబడును.

దాతలు - దూరి నిరాశులు విచ్చి స్వామివారి నిర్మాణ కార్యమును జయప్రదము గావించెదరని యాశించుచున్నాము.

వివరములు దేవస్థానం ఆఫీసులో సంప్రదించగలరు. ఇట్లు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
దేవస్థానం యాదగిరిగుట్ట.
తా॥ భువనగిరి, జి॥ నల్లగొండ (ఆం.ప్ర.)

చర్మ వ్యాధులకు
డాక్టర్లచే సిఫారసుచేయబడినవి

మెడిమిక్స్
ఔషధసబ్బు

- మంగలిగజ్జి
- దాకలిగజ్జి (కొడలయందు మురద)
- తామర
- పీడు
- చెమటకాయలు
- మొటిమలు
- తెల్లపొడ
- నల్లపొడ
- మంగు

SUBHODAYA

Agents for Andhra State :
Prabhakar Agencies
Brahmin St., Vijayawada-1.

CHOLAYIL
PHARMACEUTICALS
1. Palayakara St.,
Madras 600023

స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల
అంత్యాక్షరీ
పాటల పోటీలు !

వివరములకు :
కమర్షియల్ అడ్వర్టయిజింగ్ ఏజెన్సీస్,
పుష్పమ్యూతోట : విజయవాడ-520010.
Phone : 72442

డీలర్లు కావలెను

లోగడ యస్. ఆర్. స్టాండర్డుకు డిస్ట్రిబ్యూటర్లు అయిన మెస్సర్స్ అట్లాస్ రేడియో ట్రేడర్స్‌చే తయారు చేయబడిన

క్రౌన్ రేడియో

లకు పట్టణ వారీ డీలర్లు కావలెను.

సంప్రతించండి :
మెస్సర్స్ పూర్ణిమ
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్రప్రదేశ్,
5-3-548, అబిడ్ రోడ్, హైదరాబాద్-1

BREEZE

ఉచితం! బహుమతి
ఫిలిప్స్ ట్రాన్సిస్టర్
(బహదూర్ డీలక్స్ II)
బహుమతి స్కీము
మెడిమిక్స్ ఔషధ సబ్బు
తయారుచేయువారినుండి.
వివరములకు మా డీలర్స్ ద్వారా విచారింపుడు.

త్రికాలవాణి

సోమవారం, ఫిబ్రవరి 25

విజయవాడ

ఉ॥ 7.15 సంస్కృత పరిచయం. 7.30 వార్తావ్యాఖ్య. 7.40 ప్రాదేశిక వార్తలు. మ॥ 12.40 కార్మికులకు శిక్షణ-ప్రసారాలు: ప్రసంగం. 1.10 పసిడి పంటలు. 1.20 చిత్రతరంగిణి. 1.30 జి. వి. రమణకుమారి పా॥ 6.30 బాలవిహార్. 6.55 సేద్య పదార్థం. 7.00 రసమాధురి. 7.15 పంట సీమలు. మన దేహ నిర్మాణంలో ఖనిజ లవణాల ప్రాముఖ్యత: ప్రసంగం. 7.45 యువ దాంపత్యంలో ఒడుదుడుకులు: ప్రసంగం: డి. అప్పారావు. క్యాంపర్ కథలు-వాటి ఉనికి: ప్రసంగం 8.15 క్రీడాభిరామం. 8.35 పార్లమెంటులో నేడు. 9.30 ప్రాదేశిక సుగం సంగీత్.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 6.40 సూక్తిముక్తావళి: కె. రామగోపాలరావు. 8.25 పద్మా గోపాలకృష్ణన్. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు: కాళిదాసు నాటకము (నాటిక) రచన: పి రామచంద్రరావు. 12.05 పాలేటి వెంకటేశ్వర్లు. 1.10 చిత్రసీమ. 1.30 వి దొరస్వామి అయ్యంగార్: వీణ. సా॥ 7.15 మూడు గింజల పంటలు: ఈ నెలలో పొలంపనులు: కె. పద్మనాభరావుతో పరిచయం. 7.45 మీరు కోరిన పాటలు. 9.15 విద్యారంగం ద్వారా జాతీయ సమైక్యత: గోష్ఠి. పాల్గొనేవారు: డాక్టర్ ఎస్. శ్రీదేవి, ఎం.ఎస్.ఎస్. శర్మ. నిర్వహణ: వేమూరి మహానంద. 9.45 ధ్వని: సాహిత్య సంచికా కార్యక్రమం. కళాతపస్వి అశ్వి దాసిరాజు. సంపాదకులు: డాక్టర్ పాటిబండ మాధవశర్మ. నవలలు: డాక్టర్ ఎం. వీరభద్రశాస్త్రి. గేయ రచయితగా: "శశాంక" చిత్రకారునిగా: కె. శేషగిరిరావు.

హైదరాబాద్-బి

ఉ॥ 7.05 పి. జలజా శంకర్: వీణ. 8.10 జి ఆర్ రంగలక్ష్మి 8.20 చిత్ర [illegible] 9.00 [illegible] 10.00 [illegible] 5.0 [illegible] చంద్రశేఖర్: సితార్, 6.40 చిత్ర సీమ. 7.05 లలితసంగీతం. టి. జయలక్ష్మి. టి. గాయత్రి. 7.20 మణిమంజరి. 7.50 సి. ఆర్. రఘువీర్ అంగ ప్రసంగం. 8.05 జరిత్ర అరిభాగ్. 8.35 సుగం సంగీత్. 9.00 గిరిజాదేవి.

మద్రాసు బి

సా॥ 4.13 అలల సమీక్ష. 6.00 పాశ్చాత్య సంగీతం. 6.30 పండగపూట వాసవి పుష్పం: కథాకథనం: డాక్టర్ వి.ఆర్. శర్మ. 9.15 స్పాట్‌లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

7 సంతకులను కలమార్చి సంకరిగా ధర్మంవునటవ అమోఘంగా అని చూచిన వారంతా అంటున్నారు.
విజయవాడ: శ్రీ మారుతి
ఫైజాగ్: శ్రీకృష్ణాపిక్చర్స్
గుంటూరు: రంగమహల్
నవరసభరితమైన సమర్పణ
యాదోంకీ బారాత్
తారాగణం కలర్
అంజు: రామకృష్ణ శిల్పింగ్
నిర్మాత: శ్రీ బాలాజీ పిక్చర్స్.

25% → ఉగాది వరకు మాత్రమే!

	మామూలు	తగ్గింపు
20/20 ట్రిపుల్ కిక్ పిక్చర్ లిస్ట్ (రంగులద్దిన)	రు. 24	18
100% పోలిస్టర్ పాయిలెస్ (12 కిలోలు)	" 40	30
100% గ్యారంటీడ్ టెర్రికోట్ పాయిలెస్ (12 కిలోలు)	55	45
644-సిల్క్ జార్జెట్ చీర (6 కిలోలు)	" 75	55
సెమిత్ ఎంబ్రాయిడరీ చీర	" 130	110

శ్రీకృష్ణాషోరూమ్
వేలాది వెరైటీలలో మీకునచ్చినవి ఎన్నుకోండి!
సెంట్రల్ బ్యాంక్ పక్కన, బిజయవాడ.

"ఆంధ్ర జ్యోతి"
సచిత్ర వారపత్రిక చదవండి

చార్మ్ కాస్మటిక్ కంపెనీ, సేలం
(ప్రఖ్యాతి వహించిన "చార్మ్" బింది ప్రొడక్షన్ల తయారీ దారులు)
వారు
తవ్వావారి వీధి, విజయవాడ-1 లో
సేల్సు డిపో తెరచుచున్నారని సంతోషపూర్వకంగా తెలియపరచుచున్నారు.
24-2-1974 తేదీ సా॥ గం॥ 6-30 లకు
కృష్ణా రైస్ & ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్
విజయవాడ—1 నందు
ప్రొఫెసర్ భాగ్యనాథ్ తన మాజిక్ ప్రదర్శన ద్వారా చార్మ్ ప్రొడక్షన్లు చూపించెదరు.
ప్రఖ్యాత సినీతార మిస్. విధుబాల చే మొదటి అమ్మకము చేయబడును.
అందరూ విచ్చేయ గోర్తాము

ఇంటిని మరపించే రుచిగల భోజనమునకు, ప్రత్యేక డిన్నర్లకు
హోటల్ ప్రశాంతి
(ఎయిర్ కండిషన్డు నిశిఫేరియర్ & నాన్ విజిటేరియన్ బోర్డింగ్)
కోఠి సెంటర్, హైదరాబాద్
ఫోన్ : 45681.
PIONEER

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం



పరిపిజము (బుద్ధి)లకు అప్పటి నరముల బలహీనతచే అంగము చిన్న దై అవసర కాలంలో అసంతృప్తి. మూత్రవ్యాధులు అరికట్టి లేకుండా నష్టకరంగా చేయుచును. స్వయముగా రండి

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర
టి.బి. రోడ్. ఫోన్ : 551. తెనాలి
బ్రాంచి : 9-డి. శివాజీ స్ట్రీట్. మద్రాస్-17

సెక్సు హాస్పటల్

మరభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యంలేనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.M.F.U(CEYLON) R.A.M.P
నవజ్యోతిపేట-మ్యూజియంరోడ్. విజయవాడ-2(A.P)

నుబవ్యాధులను ప్రత్యేక చికిత్స కలదు

శుభ వార్త!

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, కుష్ఠు, బొల్లి, క్యాన్సరు, సంతానము లేని వారుకూడ శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్స పల్ల సంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్సవలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రు. 2-00 M. O. పంపవలయును.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు
విశాఖపట్టణము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము : పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
టెండరు నోటీసు

నెం. టెండర్స్/టి. ఎస్ ఎస్ / 68/74-2/డి బి /డి-5 Dt. 13-2-74

ఈ దిగువ సూచించిన పనికి సీలు టెండర్లు లంపం కాంట్రాక్టు క్రింద (కె-1) రెఫ్యూజెడ్ వర్కులు మరియు క్లాసు III కాని అంతకు పై క్లాసులో కాని రిజిస్టరు కాంట్రాక్టర్ల వద్దనుండి మూతబడి పోయిన టెండర్లు ఇంజనీరు (పి. హెచ్) విశాఖపట్నం-3 వారిచే తేదీ 20-2-74 సాయం. గం॥ 3-30 వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం గం॥ 4.00 నిముషములకు హాజరుకాబడిన టెండరుదారుల సమక్షమున, సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే కాని వారి ఎక్సిక్యూటివ్ ఇంజనీరు వారిచే కాని తెరవబడును.

వ. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము		టెండరు షెడ్యూలు అమ్మకము నకు నిలుచు తేదీ	టెండరు షెడ్యూలు స్వీకరించు కొరకు దరఖాస్తులు చేర వలసిన కడపటి తేదీ	టెండరు చేరవలసిన కడపటి తేదీ	పని పూర్తి చేయు	
		ప్రొవిజనల్ లేక క్రాక్టు డిపాజిటు డ్రాఫ్టు	వ్యాంకు గ్యారంటీ	షెడ్యూలు ఖరీదు				
1.	శ్రీకాకుళం మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం క్రింద 10'-0" లో నిలివ్యాపము. 13'-0" లోయటి వ్యాపము కలిగిన ఒక ఇన్ పిల్ట్రేషను రివిటటి డిటంటుకున్నా ప్రపోజ్డ్ ఇన్ పిల్ట్రేషను బావికి. ఎక్సిస్టింగ్ మెటల్ బావికి మధ్య 100'-0" బావిపు ఇన్ పిల్ట్రేషను గేలరీ అడిమ్ పిల్టర్లతో పేయులకున్నూ. ఎక్సిస్టింగ్ మెటల్ బావికి కలిగింగు బావికి మధ్య సుమారు 50'-0" దూరము వాడియబోయిన గేలరి దామము తీసివేసి దాని స్థానములో 15" వ్యాసం కలిగిన స్టోను పైపు పైపుల గేలరి వేయుటకున్నూ	1100/- రూపాయలు ఒక వెయ్యి ఒక వంద మాత్రము	765/- రూపాయలు ఎనుపందల అరువది ఐదు మాత్రము	10-33 పది రూపాయల ముప్పది మూడు పైసలు మాత్రము	1-3-74 నుండి	27-3-74	30-3-74	(మూడు నెలలు) 3 నెలలు

పెండరు షెడ్యూల్సు, డాక్యుమెంటులు, ఈ దిగువ సంతకముదారు ఆఫీసునుండి పై సూచించిన తేదీలలో పొందవచ్చును. ఇందుకుగాను పెండర్లు పెట్టగోరువారు పైన తెలియపరచిన షెడ్యూలు ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు "పి. డబ్ల్యు-III" ఆఫీసు, కింద, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్, విశాఖపట్నం-3 వారి పేరిట చెల్లించి పరచవలసును. పెండరు షెడ్యూల్సు వరియు డాక్యుమెంటులు సక్రమముగాను పట్టుకొన్న పరిభాషలతో జతపరచి ఈ దిగువ సంతకముదారు ఆఫీసుకు 27-2-74 తేదీ లోగా పంపవలెను. పెండరు షెడ్యూల్సు ద్వారా పొందగోరువారు రూ॥ 5-00 తపాలా స్టాంపులు జతపరచిన ఒక చిరునామా కలిగిన 25 సెం॥మీ × 50 సెం॥మీ సైజు కవరును ధరావాస్తుతో జతపరచి పంపవలయును. ఏ విధమయిన పోస్టులు తీసివేసిన, ఈ ఆఫీసు బాధ్యత వహించదు.

గమనిక : 1 పెండరు షెడ్యూల్సు ఖరీదు ఎట్టి పరిస్థితిలో మా తరిగి వాపసు ఇవ్వబడదు.

2. జి.ఓ. నెం. 1077 పి డబ్ల్యు డి. తేదీ 10-7-1967 ప్రకారము III వ తరగతిగాని అంతకు పైతరగతిలోకాని పనిచేయబడిన కాంట్రాక్టర్లు మరియు రిజిస్టరు కాబడిన రెఫ్యూజెడ్ కంపెనీలు మాత్రమే ఈ పనికి పెండరు వేయుటకు అర్హులు. ఇందుకుప్రూఫ్‌గా జి.ఓ. నెం 1077 పి డబ్ల్యు.డి తేదీ 10-7-1967 ప్రకారము రిజిస్టరు కానియెడల తగు రిజిస్ట్రేషను పత్రముయొక్క నకలు రాసి దొరకానిని పెండరు షెడ్యూల్సు కొరకు పంపుచుండుటతో జతపరచవలయును. లేనిచో పెండరు షెడ్యూల్సు ఇవ్వబడవు.

(సం) వి. ఏ. ఆర్. కంటోర్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ సర్కిల్,
విశాఖపట్నం-530003.

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. టి.బి.పి. హెచ్.ఎల్.సి. సర్కిల్, అనంతపురం
చిట్ టెండరు నోటీసు

నెం 410 M తేదీ 1-2-1974

దిగువ తెలియచర్చబడిన పనులు చేయుట నిమిత్తము, లంప్‌సం పద్ధతిలో విడివిడిగా సీలువేసిన టెండర్లు రిజిష్టరు కంట్రాక్టర్ల (టి. ఓ. యం. యస్. నెం. 1077 తేదీ 10-7-67 ప్రకారము రిజిష్టరు అయినవారి) ఎదుట 16-3-1974 తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. నెం.	పని యొక్క వివరము	ఎర్నెస్టు మనీ డిపాజిట్ రూపాయలలో	పెండరు షెడ్యూలు ఖరీదు	పనుల పెండర్లు పిలిచిన హోదాగల అధికారి పనిని నిర్వహించిన అధికారి	పెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తులు ఆహ్వానించిన తేదీ	పెండరు షెడ్యూల్సు అమ్మకము నకు నిలుచు తేదీ	పెండరు షెడ్యూల్సు స్వీకరించు కడపటి తేదీ	పెండరు చేరవలసిన కడపటి తేదీ	పని పూర్తి చేయుటకు గడువు
(1)	( )	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	
1.	అనంతపురం జిల్లా గొట్లూరు గ్రామము సమీపములో చిత్రావతి నదిపై అనంతపురము-కదిరి రోడ్డుపై రోడ్ అడ్డుగా వుండేటట్లు 60 సెం.మీ. పంపబడగల కాంక్రీట్ డయాఫ్రమ్ వాల్సు చేయుట.	రు. 20,000/-	రు. పై. 51-50	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. పైలవరం డాము డివిజన్, పైలవరం డాము పోస్టు, జమ్మలమడుగు తాలూకా, కడప జిల్లా.	1-3-1974	4-3-74 నుండి 5-3-74 వరకు	3 మామూలు	కాలము I & II	

2. పెండర్లు 16-3-1974 తేదీ మధ్యాహ్నం గం. 3.15లకు అప్పటికి హాజరు అయిన పెండరుదార్లు లేదా వారి అధికారయుత ఏజెంట్ల సమక్షములో తెరువబడును.

పై పేర్కొన్న పెండరు షెడ్యూలు ఖరీదు "P.W. iii Other Remittances" హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. పైలవరం డాము డివిజన్, పైలవరం డాము సైట్ పోస్టువారి పేర చెల్లించి అందుబాటులో వున్న పెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. టి.బి.పి. హెచ్.ఎల్.సి. సర్కిల్, అనంతపురం వారి కార్యాలయమునుండి పై పేర్కొన్న కాలములో పొందవచ్చును. పెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎలాగుండే వివరములతోను వారికు ఇవ్వబడును.

4 పెండరుదార్లు వారి పరిభాషలలో ప్రత్యేకముగా కోరినచో, పెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును. పోస్టులో పెండరు డాక్యుమెంట్లు పొందగోరు పెండరుదార్లు అదనముగా రు. 4-00 (నాలుగు రూపాయలు మాత్రము) పెండరు షెడ్యూలు ఖరీదుతోపాటు కలిపి చెల్లించవలెను. పెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపినప్పుడు పోయినవారు లేదా ఆలస్యముగా అందినను దిగువ సంతకముదారు బాధ్యత వహించరు.

5 పై పేర్కొనబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్ "REVENUE DEPOSITS" హెడ్‌కు జరుపబడిన ప్రొవిజనల్ రసీదులను పెండర్లతోపాటు జతపరచి సంపాదించి, పెట్టవలయునదిగను. పై 5 వ కాలములో పేర్కొన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. వారిచేత డిపాండ్ డ్రాఫ్టు కూడా జతపర్చవచ్చును.

6 పెండరుదార్లు తమ పెండర్లతోపాటు జిల్లా కలెక్టర్స్ సెర్టిఫికేషన్ సర్టిఫికేటు జతపరచవలయును. అట్లు జతపరచనిచో పెండర్లు తిరస్కరించబడును.

ఏ కారణము చూపకుండానే వాటికంగాను లేదా పూర్తిగాను పెండర్లు నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరు అధికారము రిజర్వు చేసుకొనియున్నారు.

8 పెండరు పెట్టదలచుకొన్నవారు, పెండరు షెడ్యూల్సు కొరకు పెట్టుకొనే దరఖాస్తులతోపాటు, తాము జి. వో. యం. యస్. నెం. 1077 తేదీ 10-7-1967 ప్రకారము రిజిస్ట్రేషన్ అయినట్లు చూపే దాఖలా జతపరచి పంపవలయును.

(సం) టి. నబి సాహెబ్,
సూపరింటెండింగ్ ఇంజనీరు. పి. డబ్ల్యు. డి.
టి. బి. పి. హెచ్. ఎల్. సి. సర్కిల్. అనంతపురం.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao.